ఆంధ్రపత్రిక * సౌరస్వతానుబంధం

వికృతి సం॥ ఫాల్గున శు॥ దశమి 1951 సం॥ మార్చి 18 ఆదివారము

గుంటలు బడ్డకష్టా, మూసీ, సంస్కారవిహీనమై వున్న జుట్టు, తెలిబడుతున్న నడకతో జైల్లోంచి బయటకు వస్తూ 'మరోజన్మ" అనుకున్నాడతడు.

అది నడివసంతం; అవరణలో పలురకాల వృక్షాలున్నాయి. ప్రపంచంలో వున్న పలు రకాల పుష్ప జాతులనూ కూడా ఖైదీలుగా వేసి తెచ్చినట్లుంది. మానవాహారానికి ధనం వెచ్చించాలి; వృక్షాలకు నీరు మాత్రమే! అది అతి సులభసాధ్యం. అందువల్లనే వసంతాగమనాని కనిచిగిర్చి గల్గినాయి. మధురమైన కోకిలకూత పెండ్లి పిలుపులా వుంది. వెన్నెలడలు పెండ్లి పందిరి నీడల కంటె హాయినిచ్చుతున్నై. పది సంవత్సరాలుగా బాహ్య ప్రపంచంతో నిమిత్తలేక, కూపస్థ మండూకంగా, కళ్లు మూసుకుని కాలంతో పోరాడిన అతని ప్రాణానికి యెంతో వుల్లాసాన్ని, ప్రోత్సాహాన్నీ కలిగించిన ఆ సుందరమయ వాతావరణ మెంత దయామయియో! అతిని అంత రాత్రాల్లోంచి వొక విచిత్రమైన కృతజ్ఞతాభావం వుబికి, వుప్పునీటితో గారగట్టిన రొంతువద్ద నిలచి పోయింది. దాన్ని రెండు అటకల్లో మింగి, స్వాగత మిచ్చిన ప్రకృతి పాతకు చిరునవ్వులో ప్రణామ మాచరించాడు సమాధి నుండి మేల్కొన్న యోగి పుంగవుని రీతి ప్రపంచాన్ని విచిత్రంగా చూస్తున్న అతని శుష్కనయనాలు వలుగులు చిందుతున్నాయి.

అతనికి నేత్రోత్సవంచేస్తూ వొక తెర తొలగోచరించింది. నోరు తాడిస్తూ, తిరుగుడుకుర్చీలో కూలబడ్డాడు. అతని చూపుల్లో ఆందోళన, అంతో నిర్లక్ష్యభావం లేకపోలేదు. అది మూకుడుకూటి మహాత్మ్యమో!, కొరడా దెబ్బల ఫలితమో!,

తనభార్య యెలా వుందో? తనకూతురి ప్పుడు పదమూడోయేడు. ఆమె వివాహం చెయ్యాలి, డబ్బులేదు, యెలా? క్రాఫు గ్గా వేశేడు. తల్వార్ కటింగ్ సాలు!...అద్దంలో తనకుతానే కళ్లుపెద్దవి, గర్వంగా చూసుకున్నాడు. ఎంత వ్యత్ ? వకపకనవ్వేడు. రూపాయబిళ్లనీ, నిర్లక్ష్యంగా, జల్లమీద విసిరి, చిల్లర బుల్ కిదురుచూడక, తలుపువద్దకు నడిచాడు రూపాయకిందపడి 'ఖంగు'న మ్రోగి, 'కలగల'ం మని దొర్లింది. అతను వెనుదిరిగి చూచి, తుళ్ళిపడకపకనవ్వి రోడ్డెక్కాడు. సిగరెట్ వెనుక అమ్మే పొగతాగడల్లో యేరి, పుచి నూటంకొని ధరించేడు. చేతిలో పైప్ తీసి, రాలిపోయినాయి. పెద్దమనిషితరహాగా పట్టి, సుఖపొగవస్తలో స్వప్నాలు కంటాడు. కాలకాన్ని తూచి నిద్రలేపి, ప్రయాణానికు ధైర్యం చాలిందిగాదు, కాళ్ళ తెట్టుకు.

రోజు ధగేడు 'మాతృభూమి' అనుకుంటూ, పుళ్ళ గాజీకీ, యిప్పటికీ చాలా మారిపోయింది. కరెంటు దీపాలూ, పంకాలూ, వొకటోటలూ, కొంతేన, అబ్బో! చాలా వ్యత్యాసం అతను కొళ్లు విరుచుకుని, అడ్డదారి కెళ్ళాడు. తన యింటిప్రక్క కొపుర మంతో 'సింగు' కనిపించేడు. "యేం బ్రదర్! ఎదేశా రావడం" అని పరామర్శించేడు. త్రంగా "శాభార్యా, పిల్ల..." అతను ప్రశ్నిస్తూంటే సింగు మధ్యలోనే అందుకుని భార్య వొక లక్షాథికారిని పెళ్ళి చేసుకుంది—యిప్పుడా?...నువ్వెళ్ళిన మరుసటి సంవత్సరమే! పిల్లకూడా అక్కడే వుంది" అని జారుకున్నాడు.

వూగిపోయిన మెల్లగా వూళ్లోకి నడచేడు. కాళ్లు తిమ శక్తిని కోల్పోయాయి. అతను నిస్పృహగా కాళ్లీడ్చుకుంటూ నడుస్తూంటే రోడ్డుమీద రుమ్మ నేచి బాటసారులకు కష్టాన్ని కల్గిస్తోంది. కాని ఆ బాటసారులు యీ వికృతి, భయంకరరూపాన్ని చూచి యేమనడానికి గుండెచాలక తొలగి పోతున్నారు.

దినలక్ష్మి మందహాసంతో అస్తమిస్తోంది. చల్లని పిల్లవాయువులు మెల్లన వస్తున్నాయి. కాని అతని చొక్కా చెమటతో తడిసిముద్దయింది. యిల్లుచేరుకున్నాడు. తుప్పుపట్టిన తాళాన్ని రాతితో బద్దలుచేసి ప్రవేశించాడు. అప్పుడే చీకటి ఆవరిస్తోంది. మినుకు, మినుకు మెరుస్తున్న మిణుగురురులూ, తప తపలాడుతున్న గబ్బిలాలూ, కీచు, కీచుమనే చుంచులూ, ఎలికలూ గృహంలో స్వైరవిహారం చేస్తున్నాయి. ముఖానికి అడ్డంవస్తున్న బూజునుకూడాలక్ష్యపెట్టక వాల్చివున్న మంచంమీద ఉస్సురంటూపడ్డాడు. పసిపిల్లవాడిలా కాళ్లూచేతులూ తన్నుకుంటూ, సక్కి సక్కి యేడ్చేడు. కానీ, మనస్సులో భారం యేమాత్రం తరగలేదు. అతనిమనస్సుకి శాంతి కావాలి! అది అంత సులభసాధ్యంకూడా కాదు.

యిక యీ జీవితం అంతే నేమో!
అంతంలోకూడా అంతే నేమో!

వారంరోజులు నిక్కృష్టంగా గడిచేయి. అతనికి తిండిలేదు. ఒక బకెట్ నీళ్లు తెచ్చుకొని మంచందగ్గర పెట్టుకొని అప్పుడప్పుడవి కొసిని త్రాగి పడుకుంటాడు. ఇతను వచ్చినట్లు ఇరుగు పొరుగు వారందరికి తెలిసింది. కానీ యెవరూ పహోయంచెయ్య బూనుకోలేదు. అతను పచ్చి హంతకుడు. అతనిభార్య రెండోవివాహం చేసుకున్న వ్యభిచారిణి. యీ రెండూ మన సంఘానికి పూర్తిగా ప్రతికూలమైనవి. ఇటువంటి 'అతన్ని' ఆదరించేందుకు యెవరికి ధైర్యం వుంటుంది?

ఆరోజు వుదయం అతనికి దగ్గు ప్రారంభించింది. పన్నెండు గంటలవరకూ దగ్గి, దగ్గి ఆయాసపడి, సోషవచ్చి పడి నిద్రపోయాడు.

సాయంత్రం ఐదు గంటలకు మెళకువ వచ్చింది. తనకు తెల్లని దుప్పటి కప్పివుంది. యింటికప్పవంక చూశాడు. బూజు లేదు. కుడిచేతివైపు చేతికందే దూరంలో చిన్న బల్లదానిమీద ఒకగ్లాసు పాలు, వొకగ్లాసు నీళ్లు, సిగరెట్టు, అగ్గిపెట్టెలు వున్నై. అతను యెందుకు ఆశ్చర్యపడడు! పైగా 'యిది కల' అని అతను వూహించేందుకు యేమీ సందేహపడలేదు. సిగరెట్ వెలిగించి తేలిగ్గా పొగ విడుస్తూ రెండోప్రక్కకు తిరిగేడు. రేరాజు నీలాకాశంతో సహా గృహంప్రవేశమయ్యాడు. నీలిచీర ధరించి తనభార్య ప్రక్కన నిలబడి వుంది. వున్న కొలది సందేహం కూడా తొలగిపోయింది. నిశ్చయంగా యిది 'కల'!

"అవునూ!... నేను ఖూనీ చేశానుగదా!...అతను నిన్ను వివాహం యెలా చేసుకున్నాడు? అందరూ మాస్తూ సహించారూ? " సంఘ పరిస్థితుల్ని బట్టి అతని కీ సంగతేహం కలగటంలో యేమీ ఆశ్చర్యంలేదు.

"కోర్టులో ఆనాడు నీతరపున వాదించిన న్యాయవాదే నన్ను వివాహం చేసుకున్నాడి. ఆ...మర్చిపోయాను...యీ పాలు త్రాగండి తర్వాతి చెప్తాను." అని పాలు గ్లాసు అందించింది. తననుగూర్చిన శ్రద్ధలో యేమీ తరగనందుకు అతని హృదయం ఆమెపట్ల ఆకర్షించబడింది. ఆమె చేతివైపుగా గ్లాసుకు పాలూ త్రాగేశాడు. ఆమె తన కథ చెప్పటం తిరిగే ప్రారంభించింది" మావివాహము జరగబోతూంటేగా నలుగురూ పోగై ముక్కుల్ని వెలేశామన్నారు. అయినా అయన యేమాత్రం వెనుకంజ వయ్యలేదు. పైగా మీరు నా మీద వుండే ప్రేమ కొలదీ నాకు యిష్టమైన చీర కొనడానికై ఖూనీచేశారన్న విషయం ఆయనకు బాగా తెలుసు. వివాహమైన తర్వాత తెలుసుకున్నాను ఆయన 'నపుంసకుడని. నేనే పాపిష్టిదాన్ని.తప్పంతా నాది. ఆయనతో సుఖించాలని మొదట్లో ఆశించాను. మీకుద్రోహం చెయ్యదలచినందుకు భగవంతుడు నన్ను బాగా శిక్షించాడు.

ఆయనకు యెవరూ లేరు. ఈ పాపిష్టి లోకమునుండి నన్ను యీ పదసంవత్సరాలు రక్షించి మీకు అర్పించటానికై నన్ను వివాహంచేసుకున్నాడట. నెలరోజుల క్రితం నా పని పూర్తయింది! అన్నారు. నా కర్థం కాలేదు. ఆరాత్రే విషం మ్రింగి ఆయన మరణించాడు. ఆస్తంతా నాపేర వ్రాశాడు. త్యాగమూర్తి"యిక చెప్పవలసిందేమీలేదు, ఆమెకు దుఃఖం ఆగనూలేదు. అతని నేత్రాలు కృతజ్ఞతా భావంతో అశ్రువుల్ని రాల్చినై.

చిన్న కథ:

దీర్ఘసుమంగళి

శ్రీమతి రాపర్ల విజయలక్ష్మి

"నీ మొహం...ఇక్కడ ఎవడుమాట్లాడినా కనీసం ఇంతమంది వస్తూనే ఉంటారు. మరి బీచిచీరాన ఉపన్యాసాలు ఊరికే ఏర్పాటు చేస్తున్నారనుకున్నావా" అన్నాడు.

సముద్రప్రేతకులు ఉపన్యాసకునికి సానుభూతి చూపించినట్లే, మన దేశంలోనూ ఏ ఉద్యమానికైనా పాపం మనవాళ్లు సానుభూతి చూపిస్తూ ఉంటారు. ఎప్పుడూ రాజకీయ రంగంలో ఛాయగా కూడా కనపడని వాళ్లు, రాజకీయ సిద్ధాంతాలంటే ముక్కు మూసుకొనేవాళ్లు, చాలా మంది శాంతి సంతకాలు(అడగని వాడిది పాపం) చేసేస్తున్నారు. ఇప్పుడు ఏ ఉద్యమ నిర్వాహకులైనా ఇది వరకటికన్న ఎక్కువగా, మిన్నగా రచయితలను, శిల్పులను, నటకులను మొత్తంమీద కళాకారులను ఒక కంట చూస్తూనే ఉన్నారు. ఈ సంతకాల్లో కొన్ని కళాకారులవి. రాజుల తరంపోయాక, ఆశ్రయహీనులై ఈ కళాకారుల జాతి ఆకలితోనూ, ఆదరణ లేమితోనూ మహాబాధ పడుతోంది. ఆకలికన్న కూడా ఆదరణలేమి పీరిని ఎక్కువగా బాధిస్తోంది. ఇట్టి కృష్ణ పక్షంలో అరుణపతాకమింటి కెగసి, స్వాగతం చెయ్యటంతో, వీళ్లకు ప్రాణాలు కొంచెం కుదుటపడినయ్. రచయితలు సంఘాలని, సమావేశాలని, ఊరేగింపులని, బల్లమీద ఊరేగింపులని, మఱపుకు గురి అవుతున్న కళాకార బృందాన్ని ప్రజల కళ్ళెదుటకు తెచ్చారు. ఇలా పునర్జన్మ ప్రసాదిస్తున్నవారు లోకానికి కూడా పునర్జన్మ ప్రసాదించ గలరు. వాళ్ళ ఉద్యమం ఏదైనా ప్రశంసా పాత్రమే. వాళ్లువచ్చి శాంతి శంఖాలు పూరిస్తుంటే, ఈ కళాకారులు చెవిటివాళ్లా... కలల్లో కొత్తగా పోసిన అభ్యుదయ సిరాతో సంతకాలు చేశారు. అంతేకాదు, దెబ్బతో ఆపడనున్న ఆటంబాంబు కాస్తా ఆగిపోయింది. ఈ సంతకాలవలన ఆటంబాంబు ఎలా ఆగింది. అని శంకచేసేవారెవరన్నా ఉంటే, ప్రసిద్ధకవి హరీంద్రనాథ చట్టోపాధ్యాయ నడిగి ఆధారం తెలుసుకోవచ్చు.

'ఏమిచేసినా కమ్యూనిస్టులే చేయాలి' అని మామూలుగా అంటం రివాజు అయింది. పల్లెల్లోగాని, బస్తీల్లోగాని వారెదైనా చేయాలనుకుంటే, అంతా 'విప్లవ దీక్ష'తో చేస్తారు. అన్న పానాలు లేకుండా, విసుగు విరామం లేకుండా పార్టీ చెప్పిన పని చేయటంలో కమ్యూనిస్టులకే మొదటి స్టాలిన్ బహుమానం. మిగతా పార్టీల్లో ఈ దీక్ష కనబడదు. ఈ శాంతి ఉద్యమం కూడా వారి కార్యదీక్షకు మరొక నిదర్శనం. మొత్తం ప్రపంచంలో 50 కోట్ల సంతకాలను పోగు చేశారు. ఏరీ, ఇంకెవరికైనా చూపించండి. మనుషుల్ని చంపకుండా ఆపటం అంటే మాటలా? ఇప్పుడు గట్టిగా వినబడుతున్నా, అంతకన్న ముఖ్యము, హింస అనగానే ఉసూరెక్కి మన కమ్యూనిస్టుల కిప్పుడు శాంతి ప్రియతేవతే అయినా, మన ప్రజలకు శాంతి చిరకాల నేస్తం. హింసతో స్వాతంత్ర్యాన్ని సాధించాలని కొందరు మొదట్లో, మధ్య మధ్య పూనుకొన్నా, చివరకు శాంతి మూలంగానే స్వరాజ్యం దక్కూరింది. కాబట్టి శాంతి మనకొక కొత్త వింతకాదు, నినాదంకాదు.

అయితే ప్రధానవిషయం శాంతి అంటే ఏమిటి?

ప్రపంచంలో అన్ని మూలలనుంచి శాంతి అనే మాటే ప్రత్ధ్వనిస్తోంది. మాస్కో, వాషింగ్టన్, లండను, పారిస్, పెకింగ్ సర్వత్రా శాంతే! ఇక శాంతిదేవతకు అడ్డా? అశాంతిదేవతకు కారణం? ట్రూమన్ స్టాలిను, స్టాలిన్ ట్రూమన్‌ను ఇలా పరస్పరం శాంతి విరోధులుగా చూపించుకుంటున్నారు.

శాంతి సమావేశ ఫలితాలబట్టే కూడా కొంచెం గ్రహించవచ్చు. కలకత్తాలో జరిగిన శాంతి సమావేశ ఫలితం ఏమిటి? అంతకు మునుపున్న శాంతికూడా పోయింది. కమ్యూనిస్టులు దేశం విప్లవతాపంతో అట్టుడుకుతోందని అన్నారు. విప్లవతరుణం వచ్చిందన్నారు. ఉద్దండులంతా అంతర్ధానమయారు. తెలంగాణాలో గెరిల్లా పోరాటం ఆరంభించారు. ప్రభుత్వపు పోలీసు సిబ్బంది పల్లెలమీద పడ్డారు. పల్లెల్లో శాంతి భద్రతలు క్షీణించినయ్. ఈ కమ్యూనిస్టు ప్రభుత్వ సంఘర్షణలో సామాన్యపౌరుల శాంతి భద్రతలు నశించినయ్. పలువురు దురదృష్టవంతులు ఉభయుల దౌర్జన్యానికి సరిఅయారు. పల్లెల్లో ఏప్రజా ఉద్యమం కూడా స్వేచ్ఛగా, బహిరంగంగా సాగే సూచనలు ఇప్పుడిప్పుడే కన్పించవు. ఇదీ కలకత్తా శాంతి సమావేశ ఫలితం!

కాబట్టి శాంతి అనే పదానికి తలొకరు తలొక అర్థం చెప్పుతున్నారు. శాంతిఅంటే ఆటంబాంబు పడకుండా ఉండటమేనని ఒకరి అర్థం. దేశాలమధ్య యుద్ధాలు లేకుండాఉంటే, అదే శాంతిఅని మరొకరి అర్థం. కాని దేశాల్లో శాంతి విషయం గురించి ఏమిటి? ఇప్పటి వాతావరణంలో దేశాల్లో అశాంతే దేశాలమధ్య అశాంతికి దారి తీస్తోంది. గ్రీసులో అంతర్యుద్ధానికి ఒకవైపు అమెరికా, మరొకవైపు రష్యా కాసుకున్నయ్. కొరియాలో అంతర్యుద్ధానికి ఇలాగే జరిగింది. వాలంటీర్లంటూ చైనా యుద్ధంలోకి దిగింది. డైట పడకుండా, రష్యా చేయగలిగినదంతా చేస్తోంది. ఐక్యరాజ్య సమితి తరఫున అమెరికా యుద్ధనాయకత్వం వహించింది. ఇలా దేశాల్లోని అంతర్యుద్ధాలు క్రమేపీ దేశాలమధ్య యుద్ధాలుగా మారే వాతావరణం ఏర్పడ్డది. కాబట్టి దేశాల మధ్య శాంతి వాతావరణం ఏర్పడాలంటే, దేశాల్లో కూడా శాంతి వాతావరణం ఏర్పడాలి. ఇందుకు కమ్యూనిస్టులు అంగీకరిస్తారా?

శాంతి అనేది ఒక తంత్రంకాదు; ఒక తాత్కాలిక అవసరం కాదు. అది జీవిత తత్త్వంగా ఉండాలి. విశ్వమంతా శాంతి యుతంగా ఉండాలంటే వ్యక్తి శాంతినే జీవితతత్త్వంగా ఆచరించాలి. వ్యక్తులు, సంఘాలు శాంతికి వ్యతిరేకమైన సాధనాలను, జీవితాలను అవలంబిస్తూ, దేశంలో, ప్రపంచంలో శాంతి ఉండాలంటే ఎలా సాధ్యం?

అంటే, మన మనజీవితాల సంకల్పాలను సిద్ధించుకోటానికి అవలంబించే జీవిత తత్త్వం మీద, సాధనాలమీద ఆధారపడి ఉంటుంది శాంతిగాని, అశాంతిగాని.

పలువురికి పలు జీవితతత్త్వాలు స్ఫురిస్తయ్; నచ్చుతయ్. తమ ఆదర్శాలకోసమై వారు ప్రాణాన్నికూడా అర్పిస్తారు. త్యాగశీలురు. కాని, వీరుచేయవలసిన మహోత్కృష్ట త్యాగం మరొకటి ఉంది. అది ఏమిటి? తమ ఆదర్శాలను కార్యరంగంలో సిద్ధింపజేసుకోటానికిదౌర్జన్యాన్ని త్యజించాలి ఈత్యాగమే పరైనత్యాగం. పూర్వంలోకూడా మతాలు దౌర్జన్యాన్ని వ్యాప్తికోసం వినియోగించటం ఆరంభించాకే, వాటిలో ఉన్నమంచి కొస్తాపోయి, మానవ వికాసానికి అవరోధాలుగా పరిణమించినయ్. దేవుడికి సంబంధించిన ఆమతాల దారే మనుష్యులకి సంబంధించిన ఈరాజకీయమతాలూతొక్కితే పర్యవసానమూ అలాగే ఉంటుంది.

ప్రజాస్వామిక రాజ్యాల్లో దీన్నిలోపాలున్నప్పటికీ,వివిధ భావాలకు స్వేచ్ఛఉంది. రష్యాపై అమెరికా ప్రభుత్వం కాలుదువ్వుతున్నప్పటికీ, ఆదేశంలో నేతమ ప్రభుత్వాన్ని నిర్లక్ష్యంగా విమర్శించి, రష్యాను సమర్థించే వాళ్లున్నారు. పత్రికల్లో,ఉపన్యాసాల్లో తమ స్వంత ప్రభుత్వాన్ని ఖండిస్తున్నారు. అమెరికను రాజ్యాంగంలాయి,కమ్యూనిస్టు వ్యవస్థ

(8 వ పేజి చూడుడు)

ఆర్థికాభ్యుదయ పథకం

1

1935 ఇండియా రాజ్యాంగచట్టమునుసరించి 1937 సంవత్సరములో వివిధ రాష్ట్రములందు కాంగ్రెసుపార్టీ ప్రభుత్వ మంత్రివర్గములు ఏర్పడెను. కాని కేంద్ర ప్రభుత్వము మాత్రము బ్రిటిష్ అధికారుల పక్షము చేరినవారి అభిమానుల చేతులలో నే ఉండెను. దేశముయొక్క ఆర్థికాభ్యుదయము ఏ పద్ధతిలో వుండవలెనో యుందుగా నిర్ణయించవలెనని గ్రహింపబడెను. కాని అధికారము చేతులలో లేకుండా పథక నిర్ణయమును చేయబూనినట్లయితే అది కేవలం విద్యార్థులు శాస్త్రపరిశోధన చేసినట్లుగా మాత్రమే యుండును. అట్టి పథకమును తయారుచేసేవారు ప్రభుత్వ వ్యవహారాధికారమును చేపట్టాయించేవారు అయియుండవలెను. దేశముయొక్క ఆర్థికాభ్యుదయపథకమును నిరూపించవలెనని 1938 సం॥లో కాంగ్రెసు మహాసభ సంకల్పించినప్పుడు మనకు రాజకీయ స్వాతంత్ర్యము లేదు. కాని స్వాతంత్ర్యం వచ్చేవరకు పథకనిర్ణయమును అపకూడదని తలంచితిమి. భారతదేశము స్వతంత్ర రాజ్యమైన సందర్భములో అక్కరకు రాగల ఆర్థికాభ్యుదయపథకమును తయారు చేయవలెనని ప్రయత్నించితిమి.అంతేగాక అప్పటి పరిస్థితులలో చేయదగిన దేదైనను ఉండే యెడల అట్టి పనిని వెంటనే కొనసాగించు నిమిత్తమున్నూ పథకము నొకటి తయారు చేయదలంచితిమి.

కాంగ్రెసువర్కింగుకమిటీ ఆదేశము ననుసరించి అప్పటి కాంగ్రెసు ప్రెసిడెంటు వివిధ రాష్ట్రములలోని పారిశ్రామిక శాఖానుంత్రులను 1938 అక్టోబరు 2, 3 తేదీలయందు ఢిల్లీలో సమావేశపరచి ఒకసభ చేసెను. ఆ సభలో మొట్టమొదటి తీర్మానము యీ క్రిందిరీతిగా చేయబడెను. "పరిశ్రమల అభివృద్ధిలేకుండా దేశములోని దారిద్ర్య నిర్మూలన సమస్యను గాని, దేశరక్షణ సమస్యనుగాని ఆర్థిక సమస్యనుగాని పరిష్కరించ వీలులేదు. అట్టి పారిశ్రామికాభివృద్ధి కొరకై జాతీయాభ్యుదయ పథకమును సర్వ సమగ్రముగా తయారు చేయవలెను. అట్టి పథకమునందు భారీ కీలక పరిశ్రమలకు, మధ్యరకపు పరిశ్రమలకు గృహపరిశ్రమలకు సంబంధించిన అభివృద్ధిమార్గమును సూచింపవలెను. జాతీయాదాయములను దేశములోగల సాధన సంపత్తిని దేశ ప్రత్యేక పరిస్థితులను గమనించి యీ పథకమును తయారు చేయవలెను."

దేశమంతటికీ సంబంధించిన పరిశ్రమల అభివృద్ధికి మాత్రమే ఒక పథకమును తయారు చేయవలెనని వివిధరాష్ట్రాల మంత్రులు మొదట సంకల్పించిరి. కాని అటుపిమ్మట, కాంగ్రెసు ప్రభుత్వ ప్రతినిధులు, తదితర పక్షముల ప్రభుత్వవర్గముల ప్రతినిధులు, సంస్థానాల ప్రతినిధులు అంతా నెహ్రూగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు ఒక్క పరిశ్రమలనేగాక, జాతీయ జీవితమునకు సంబంధించిన విద్యావ్యాప్తి, వ్యవసాయ జలధారముల అభివృద్ధి సహకారోద్యమము, వ్యాపార రంగ విస్తరణం, మొదలయిన యితర విషయములకు కూడా అభివృద్ధి పథకములను తయారుచేయుట అవసరమని తలంపబడెను. కనుక, ఈ అభ్యుదయ పథకము నిర్ణయించుటలో అతివ్యాప్తి లేకుండా కనీసమైన లక్ష్యము నొకటి నిర్ణయించి దేశములోని పరిశ్రమలను ప్రభుత్వాయత్త మొనర్చుటకును ఆయా ఫ్యాక్టరీలకు కావలసిన ముడిసరకులను సమృద్ధిగా సప్లయి చేయుటకై వ్యవసాయ విధానమును సంస్కరించుటకును పూనుకొనవలెను. విదేశీయ వ్యాపారమును రవాణాలను వృద్ధిచేసి ఒక స్థిర ప్రమాణములోనికి తీసికొని రావలెను. దేశములోని ప్రజల సంపదను సక్రమంగా విభజించగల పన్నుల విధానమును సాంఘికాభివృద్ధికర శాసనములను నిర్ణయించవలెను. తద్వారా ప్రజాసామాన్యముయొక్క క్షేమాభివృద్ధిని చేకూర్చవలెను. ఆయా శాఖలయందు ప్రతీకులైనవారు అభ్యుదయ విధానమును నిర్ణయించుట ప్రజాస్వామ్య రాజ్యాల పద్ధతియై యున్నది. కాని ప్రజల జీవనోపాధులను మాత్రమే పెంచియుంచుట యందువారి చిత్తసంస్కారము,ఆత్మవిజ్ఞానము వృద్ధి పొందునట్లు చేయవలెను. కాబట్టి సర్వత్రా ముఖ్యమైన జాతీయాభ్యుదయ పథకములో ముఖ్యముగా ఆర్థికాభివృద్ధికి తగిన పరిస్థితులను కల్పింపవలెను. ఉత్పత్తి దారులకు కొనుగోలుదారులకు గల పరస్పరావసరములను సమన్వయించవలెను. ప్రజలలో వివిధ వర్గముల మధ్య హెచ్చుతగ్గులు లేకుండా చూడవలెను.

అందువల్ల అనాటి ప్లానింగుకమిటీ 30 ఉపసంఘములను వేర్వేరు విషయములగూర్చి ఆలోచించుటకై నియమించెను. వ్యవసాయ జీవితమునకు సంబంధించిన విషయముల గూర్చియు, పరిశ్రమలకు నెదురైన సమస్యలనుగూర్చియు, ప్రజాసామాన్య క్షేమమునకు అనగా కార్మిక జన సమస్యలకు సంబంధించిన విషయముల గూర్చియు ఆలోచించుటకు కమిటీలు ఏర్పాటు చేయబడెను. ఇవిగాక, వ్యాపారము, దానికి వలయు రవాణాలు రాకపోకలు, ప్రజారోగ్యము, నివాససౌకర్యములు, విద్యావ్యాప్తి, స్త్రీజనాభ్యుదయము మొదలగు విషయముల చర్చించుటకు కూడా కమిటీలు ఏర్పడెను. 1938 సం॥ నుండి యీకమిటీలు పనిసాగించెను. కాని, యీ కమిటీలోని సభ్యులు చాలా మంది 1940 మొదలు 1945 వరకు జెయిళ్ళలో నుండిరి. 1945 సం॥ తర్వాత తిరిగి పని ప్రారంభించి 1948 సం॥ నాటికి యీకమిటీల పని ముగింపబడెను. 39 సంపుటములు నివేదికల రూపమున తయారుచేయబడెను. స్వతంత్ర భారత రాజ్యమునకు ఉత్తరోత్తరా మార్గదర్శకమైన అభ్యుదయ పథకంగా యిది తయారుచేయబడెను. ఆయా వేర్వేరు వ్యవహారశాఖలకు ప్రతినిధులుగా నుండగలవారిని కొందరిని చేర్చి ఒక ప్లానింగుకమిటీగా పండితి జవహరిలాలు నెహ్రూగారు ఏర్పాటు చేసిరి.-ఈ అభ్యుదయ పథకము ననుసరించి పనిజరుగుటకు దేశము ఏవిధంగా పూనుకోవలెనో యీ ప్లానింగుకమిటీ నిర్ణయించవలెనన్నారు.

పాతిక ఏండ్లలో మన జాతీయ జనకుడైన గాంధీమహాత్ముని నాయకత్వమున సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యమును సాధింపగల్గితిమి. కాని, ఆర్థికంగా దేశమునకు విమోచనకలిగిననేతప్ప యీ రాజకీయ స్వాతంత్ర్యము ప్రజలకు సంతృప్తినికలుగచేయజాలదు. మన రాజ్యాంగ చట్టంలో నిర్వచింపబడిన ప్రాథమిక హక్కులను ప్రజలు భుక్తముచేసికోవలెను. దేశంలోఉన్న ప్రజలకందరికీ, కడుపునిండా తిండి, కట్టుబట్ట, నిలువనీడ అనేది లభిస్తే, వారి పిల్లలకు చదువుసంధ్యలు వారికి వైద్యసహాయం లభిస్తే అంతేచాలును. అదియే చాలావరకు జాతీయాభ్యుదయ మనవచ్చు. కార్మికులకు వేతన సౌకర్యములను ప్రజలకు జీవనోపాధులను కల్పించాలి. ఈమాత్రము జీవిత సౌకర్యములను కలుగజేయగల్గినట్లయితే ప్రపంచరాజ్య బృందములో భారతదేశము తలయెత్తుకొని కీర్తి ప్రఖ్యాతులతో నుండగలదు.

శ్రీ వి. వి. గిరి

కమ్యూనిస్టులు: శాంతి

వేలూరి సహజానందం

'మంత్రాలతో చింతకాయలు రాలుతాయా? ఈ శాంతి సంతకాలతో ఆటంబాంబులు ఆగుతాయా' అని ఒక ఛాందసుడు ప్రశ్నించవచ్చు. కాని ఈ శాంతి కాములు అంతా ఛాందసులు కాదు. ఆటంబాంబులు పడకపోనియ్యి. పడనియ్యి. రష్యాలో ఆటంబాంబులు సరిపడినన్ని తయారయేదాకా ప్రపంచపు నెలలో 'శాంతి శాంతి' అని జపించటం ఈ శాంతికాముల తంత్రం. తరువాత వివిధ దేశాల్లో దెబ్బతింటున్న కమ్యూనిస్టులు ఎలాగో మళ్ళీ ప్రజలమధ్య కాలు నిలదొక్కుకోటానికి ఈ శాంతి నినాదం చేతికర్రగా బాగా ఉపయోగిస్తుంది. కాబట్టి ఈ సంతకాలవలన మొత్తం ప్రజలకేదో హింసా విముక్తి అనుకోరాదు, అది అనుకొనేవారి భ్రాంతి. కమ్యూనిస్టుల తంత్రాంగంలో ఈ శాంతి నినాదం ఒక ప్రకరణం.

మనదేశ కమ్యూనిస్టులూ వెనకబడలేదు. దేశంలో అత్యంత విజయవంతంగా సాగిస్తున్న విప్లవోద్యమంతో (1) పాటు, పాపం శాంతి వుద్యమాన్ని కూడా లేవదీశారు. వెనకటికి పట్నంలో బీచిబడ్డున ఎవడో ఉపన్యాసమిస్తున్నాడు. చుట్టూ వేలమంది జనం ఉన్నారు. "ఒరే...చాలామంది వచ్చారురా...పద" అన్నాను మిత్రుడితో.

ట్రూమన్, అట్లీ, నెహ్రూ ఎవరైనా సరే, ఒక ఉద్యమం అంటూ, పోనీతము అభ్యుదయ నిరోధక (రియాక్షనరీ) ఉద్యమాన్నయినా లేవదీసి ఇన్ని సంతకాలు ప్రోగు చెయ్య గలిగినారేమో చూడండి. మరి అదే స్టాలిన్ మహిమ.

ఇప్పుడిక మన దేశంలో కూడా మళ్లీ ఒక శాంతి సమావేశం జరపాలని చూస్తున్నారు. జరపటం ఎక్కడ? ఏమైనా ముందు కోటల్లోనే పాగావెయ్యటం యుక్తం అని ఢిల్లీలో జరపాలనుకున్నారు. నిజంగా అనుకున్నారా? ట్రూమన్ అట్లీకి దాసోహమనే నెహ్రూ ప్రభుత్వం అంగీకరించదని తెలుసు. తెలిసినప్పుడెందుకడిగారు? అదే ప్రచార ఆయుధపు పదును; ఢిల్లీ అనుమతికన్న తిరస్కారం బాగా ఉపకరిస్తుంది, చూశారా. ప్రపంచాని కంతకూ, మనుష్యుడు పుట్టిన ఇన్నాళ్ళకు ఏదో ఇంత శాంతిని ప్రసాదిద్దామనుకుంటుంటే, గాంధీజీ అనుంగు శిష్యులైన మంత్రులు కాదన్నారు. ఇంతకన్న భారతీయ సంస్కృతికి, గాంధీజీ (ఒకప్పుడు ఇంపీరియలిస్టు ఏజెంటు, అదెప్పటిమాటో) కి అవమానం మరొకటి ఉంటుందా? ఇలా ప్రచారం చెయ్యటానికి ఎంతపిలా! ముఖ్యంగా ఇప్పుడే కళ్లు తెలుస్తున్న రాజకీయ పసిపాపల నెత్తుకొని, ఎంత చక్కగా ఆడించవచ్చు, ఈ ప్రచారం పాట పాడుతూ.

ఈ సందర్భంలో ఇంకో గమ్మత్తు ఉంది. శాంతి భద్రతలమంత్రి సి. రాజగోపాలాచారి ఉండెగాకూడా ఈ నిషేధం అని కొందరు పార్టీ మిత్రులనుకోవచ్చు. అలా అనుకోటానికి వారికి ఆధారం లేకపోలేదు. 1942 ఉద్యమంలో కాంగ్రెసు సతమతమవుతున్నప్పుడు, 'సి. ఆర్', పార్టీవారేర్పాటు చేసిన సభలకు పాపం హాజరయ్యాడు. అది గుర్తుంచుకోటం మన పొరబాటు. కమ్యూనిస్టు లేర్పరచే ఈ సభలకు ఇతరులు అనాయాసంగా హాజరై, గౌరవపీఠాలలంకరిస్తున్నారు. ఇదికూడదు అని 'సి. ఆర్., ఈముధ్య జ్ఞానబోధచేశాడు. కాబట్టి ఇప్పటి 'సి. ఆర్' పార్టీ కనుకూలంగా ఉండటం అనేది, అనుకునేవారిభ్రాంతి.

ఢిల్లీలో కాకపోతే మరొకచోట జరుపుతారు శాంతి సమావేశం. అయితే మనం ప్రజలం ఈ సమావేశం సంగతి కొంచెం ఆలోచించాలి. ఎప్పుడూకూడా దూరం ఆలోచించటము మంచిది.

'శాంతి' అనేమాట మిగతా దేశాల్లోఇప్పుడు గట్టిగా వినబడుతున్నా, అంతకన్న ముఖ్యము, హింస అనగానే ఉసూరెక్కి మన కమ్యూనిస్టుల కిప్పుడు శాంతి ప్రియతేవతే అయినా, మన ప్రజలకు శాంతి చిరకాల నేస్తం. హింసతో స్వాతంత్ర్యాన్ని సాధించాలని కొందరు మొదట్లో, మధ్య మధ్య పూనుకొన్నా, చివరకు శాంతి మూలంగానే స్వరాజ్యం దక్కూరింది. కాబట్టి శాంతి మనకొక కొత్త వింతకాదు, నినాదంకాదు.

అయితే ప్రధానవిషయం శాంతి అంటే ఏమిటి?

ప్రపంచంలో అన్ని మూలలనుంచి శాంతి అనే మాటే ప్రత్ధ్వనిస్తోంది. మాస్కో, వాషింగ్టన్, లండను, పారిస్, పెకింగ్ సర్వత్రా శాంతే! ఇక శాంతిదేవతకు అడ్డా? అశాంతిదేవతకు కారణం? ట్రూమన్ స్టాల